

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 9 ఆగస్టు 2025






## ఆర్టీఈ అడ్మిషన్లు మిద్యే..

# ఉచిత అడ్మిషన్లు అంతా ఉత్తిదే..

- మా వల్ల కాదంటూ చేతులు ఎత్తేసిన జిల్లా యంత్రాంగం
- మూడో విడతపై నెలకొన్న అయోమయం
- ప్రైవేటు కళాశాలలో ఉచిత అడ్మిషన్లు అంతా మిద్యే
- ఒప్పుకొని కార్పొరేట్ పాఠశాలల సంస్థలు

**జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలు 689**

**ఇప్పటివరకు ఆర్టిఈ కింద జరిగిన అడ్మిషన్లు సంఖ్య రెండు శాతం.**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

నిర్బంధ ఉచిత విద్య హక్కు చట్టం (ఆర్టీఈ) ప్రైవేటు పాఠశాలలలో అడ్మిషన్ల కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులతో కూటమి సర్కార్ ఆటలాడుతోంది. పేద పిల్లలకు ప్రైవేట్ తమ కార్పొరేట్ కళా శాలలో ప్రవే శాలను ఆశ చూపి చేతులెత్తే సింది. ఇప్ప టికే రెండు విడతల అడ్మిషన్లు పూర్తయ్యా యని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం వాస్తవ గణాంకాలను చూసి ముక్కున వేలేసుకుంటుంది. జిల్లా విద్యా శాఖ అధికారులు ఆ విషయంపై పట్టించు కున్న పాపాన పోలేదు. తమ మాట ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల యాజమాన్యాలు వినడం లేదని, తమకు ఏం చేయాలో పాలు పోవడం లేదని మదన పడుతున్నారు.

2 లో



**స్వర్ణరథంపై శ్రీపద్మావతి అమ్మవారి కటాక్షం**

8 లో



## స్వీట్స్ అండ్ బేకరీస్‌పై జాయింట్ కంట్రోలర్ తనిఖీలు

8 లో







# ఉచిత అడ్మిషన్లు అంతా ఉత్తిదే..

**చేతులెత్తేసిన కార్పొరేట్ సంస్థలు**

జిల్లాలోని సుమారు వందలకు పైగాకు ఉన్న ప్రవేట్ కళాశాలలలో కనీసం (ఆర్టిఈ) కింద పేద విద్యార్థుల అడ్మిషన్లు రెండు శాతం మించ లేదంటే అంటే అతిశయోక్తి కాదు. జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు పలుమార్లు ప్రైవేటు యాజమాన్యాలతో జరిపిన చర్చలు పూర్తిస్థాయిలో విఫలమయ్యాయి. తాము ఈ ప్రతిపాదనను అంగీకరించమంటూ బహిరంగంగానే అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి తేల్చి చెప్పారు. ఇప్పటికే అడ్మిషన్లు తక్కువై నష్టాలతో పాఠశాలలో నడుపుతున్నామని ప్రైవేటు యాజమాన్యం ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఈ పరిస్థితుల్లో ఉచితంగా 25% అడ్మిషన్లు ప్రభుత్వం తమపై రుద్దడం కక్ష సాధింపు శరీరంలో భాగమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రైవేటు యాజమాన్య సంస్థలు రాష్ట్రస్థాయి అధికారులతోనూ ప్రజా ప్రతినిధులతోనూ చర్చించినట్లు తెలుస్తోంది.

**దిక్కుతోచని స్థితిలో జిల్లా విద్యాశాఖ**

మే నెల నుంచి రాష్ట్ర ప్రభుత్వం (ఆర్టిఇ) ప్రతి ప్రైవేటు పాఠశాలలలో 25% పేద విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాలని జిల్లాస్థాయి విద్యాశాఖ అధికారులకు హుకుమ జారీ చేసింది. అప్పటినుంచి పలు దపాలుగా విద్యాశాఖ అధికారులు ప్రైవేటు కళాశాలల యాజమాన్యంతో చర్చలు జరిపిన కనీసం ఇప్పటికి రెండు శాతం అడ్మిషన్లు చేయలేకపోయారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు విశ్వసనీయ సమాచారం. తొలి విడత అడ్మిషన్ల ప్రక్రియ జూన్ 12వ తారీఖున ప్రారంభమైన ఆ నెలలో కనీసం 0/1 శాతం కూడా ప్రదేశాలు చేయలేకపోవడం గమనార్హం. అనంతరం రెండో విడత జూలై నెలలో ప్రారంభమైన రెండు శాతానికి సైతం చేరుకోలేకపోయారు. దీంతో ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయలేక జిల్లా విద్యాశాఖ యంత్రాంగం చేతులెత్తేసింది.

**మూడో విడత అంతా తూచ్..**

ఆర్టిఈ కింద పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలలో అడ్మిషన్లు అంటూ అంగామా చేసి రెండు నెలలు గడుస్తున్న ఆ స్థాయిలో అడ్మిషన్లు జరగకపోవడంతో ప్రభుత్వం మరో ఎత్తువరకు తెరతీసింది. ఇందులో భాగంగా గత ఐదు రోజుల క్రితం మూడో విడత అడ్మిషన్లు అంటూ ప్రత్యేక జీవో జారీ చేసింది. జిల్లాస్థాయి అధికారులు మూడో విడత అడ్మిషన్లను 100% పూర్తి చేయాలని టార్గెట్ ఇచ్చింది. ఇందులో మరో మెలిక పెట్టింది.. ఆర్టిఏ కింద విద్యార్థుల గృహాలకు మూడు కిలోమీటర్ల పరిధి నుంచి ఐదు కిలోమీటర్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

**ఫీజు బాధ్యత తల్లిదండ్రులదే**

మూడో విడత అడ్మిషన్ లో భాగంగా (ఆర్టిఇ) కింద ప్రైవేటు పాఠశాలలలో అడ్మిషన్లు పొందే విద్యార్థులు తల్లికి వందనం కింద ప్రభుత్వం చెల్లించిన సొమ్మును ఆ పాఠశాలలకు చెల్లించాల్సిందే నంటూ ఆ ఉత్తర్వులులో ప్రభుత్వం పేర్కొంది. ఈ విషయాన్ని గమనించిన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు కళాశాలలో ప్రభుత్వం కల్పించిన ఉచిత ప్రవేశాలపై మొగ్గు చూపడం లేదు. ఇటు తల్లిదండ్రులు- అటు ప్రైవేటు పాఠశాలలు యాజమాన్యం అధికారుల సూచనలు పాటించక పోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారులు ఏమి చేయలేని దుస్థితిలో తలలు పట్టుకుంటున్నారు. మూడో విడత అడ్మిషన్లను ప్రైవేటు పాఠశాలలు కనీసం ఒక శాతం సైతం ఇచ్చే పరిస్థితుల్లో లేవని అధికారులు గుసగుసలాడుకుంటున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు అధికారులను బెంబేలెత్తిస్తుంది.

## ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందడుగు వేస్తాం..

**కేవీఎం కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారి**



ప్రైవేటు పాఠశాలలలో ఆర్టిఈ కింద మూడో విడత అడ్మిషన్ల ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి తమకు ఎటువంటి స్పష్టమైన ఆదేశాలు అందలేదు. అందిన వెంటనే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంలతో సంప్రదించి అడ్మిషన్ల ప్రక్రియపై ముందడుగు వేస్తాం. ప్రభుత్వం ఆదేశాలను దిక్కరించిన ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకునే దానికి వెనుకాడం.



## గంగమ్మ గుడి లో చోరీ

**పలమనేరు మేజర్ న్యూస్** గంగమ్మ గుడిలో చోరీ జరిగిన సంఘటన రూరల్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.... రూరల్ మండలంలోని కోలమాసనపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న గొల్లపల్లి గ్రామంలో వెలసియుండు గంగమ్మ తల్లి గుడిలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గుడిలోనికి ప్రవేశించి హుండీలో ఉన్న నగదును దోచుకెళ్లడానికి ప్రయత్నించారు. అక్కడ అలజడ రావడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే పోలీసులు అక్కడికి వెళ్లి హుండీ ని పరిశీలించడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరసింహులు తెలిపారు.

## ఎంపీ మిథున్ రెడ్డి విడుదల కావాలని పూజలు

పలమనేరు మేజర్ న్యూస్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక వైసిపి నాయకులు ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వెలసి యుండు మారెమ్మ దేవాలయంలో శుక్రవారం ఉదయం మారెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసిస్తూ12వ తేదీ విడుదల కావాలని గ్రామ దేవతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డి, మండి సుధా, ప్రహల్లాద, ప్రసాద్ రెడ్డి, రఘునాథ్, సోమచంద్రారెడ్డి, నాగరాజ్, చాపల బాబు, నరేష్, రవి, కోదండ రామయ్య, శ్యాంసుందర్ రాజ్, జగ్గా వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా దినకర్ ప్రసాద్



**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్)** కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి గా కార్వేటినగరం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దినకర్ ప్రసాద్ ను నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ నియామక పత్రాన్ని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ రమేష్ బాబు సమక్షంలో అందించారు. కార్వేటినగరం మండలం అన్నూరు లో గంగాధర నెల్లూరు నియోజకవర్గ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దినకర్ ప్రసాద్ మాట్లాడుతూ తనను జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి గా నియమించిన షర్మిలారెడ్డి కి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన చిత్తూరు జిల్లా అధ్యక్షులు పోటుగాడు భాస్కర్‌కి, జీడి నెల్లూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ రమేష్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

తనకు మరింత బాధ్యత పెరిగిందని, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి,ఏపీ సి సి మాజీ కార్యదర్శి ఏపీ పరదేశి మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# చామర్థికండ్రిగలో త్రాగునీరు లేక గిరిజనుల ప్రాణాలు విలవిల

**సత్యవేడు మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం చామర్థికండ్రిగ గ్రామ గిరిజనులు నెలలుగా త్రాగునీటి కోసం అల్లాడుతున్నారు. స్వచ్ఛమైన నీరు అందక, బురద కలిసిన నీటితోనే జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్య ఎప్పటి నుంచో కొనసాగుతుంది పదిరోజుల క్రితం ఈ సమస్యను వార్తా మాధ్యమాల ద్వారా వెలుగులోకి తెచ్చినా, ఇప్పటి వరకు అధికారులు స్పందించలే దని గ్రామస్తులు ఆరోపిస్తున్నా రు. జీవనాధారం మూసుకుపోయింది. అడవిని జీవనాధారంగా పెట్టుకున్న గిరిజనులు ఇప్పుడు మరొక పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నారు. అడవికి వెళ్లే మార్గంలో క్వారీ లోతుగా గుంటలు త్రవ్వడంతో దారి పూర్తిగా మూసుకుపోయింది. క్వారీల కారణంగా జీవన ఆదాయం పోయింది. గ్రామంలోని బోర్లలో నీరు ఎండిపోయింది. బావుల్లో నీరు లేదు. అంతేకాక, క్వారీ పేలుళ్ల ప్రభావంతో ఇళ్ల గోడలకు పగుళ్లు రావడం, భద్రతా సమస్యలు మరింత పెరగడం జరుగుతోంది. గ్రామంలో ముసలివాళ్లు, ఒంటరి వృద్ధులు ఉన్నారు. వీరికి పెన్షన్ అందక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ వృద్ధులను ప్రభుత్వం ఆదుకోవాలి, పెన్షన్ మంజూరు చేయాలి అని గ్రామస్థులు కోరుతున్నారు. త్రాగునీరు లేక మా ప్రాణాలు ఎప్పుడు పోతాయో అని గిరిజనులకూ బ్రతికే హక్కు ఉందా లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకుని త్రాగునీరు, అర్హత కలిగిన వాళ్లకు పెన్షన్, జీవనాధారం కల్పించాలని చామర్థికండ్రిగ ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.





# తెప్పలపై విహరించిన మువ్వ గోపాలుడు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం లో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో తెప్పోత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో సుప్రభాతతో సేవలో మేల్కొల్పి, శుద్ధి తోమాల కొలువు పంచాంగ శ్రవణం మొదటి గంట రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల్ స్వామి మూలవర్లకు అభిషేకం అర్చన రెండవ గంట, సర్వదర్శనం వేణుగోపాల స్వామికి వారికి స్నానపన తిరుమంజునం, పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన నిర్వహించారు. ఉత్సవార్ల సమర్పణ శుద్ధి తిరువీధి ఉత్సవం, ఉత్సవాలను సర్వాంగ సుందరంగా అలంకరించి పురవీధుల్లో భాజా భజంత్రీలు వేద పండితులు మంత్రోచ్ఛారణ వైభవంగా ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూరవర్తించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారు ఊరేగింపు అనంతరం స్కంద పుష్కరణలో తెప్పలపై విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు స్వామి వారికి నీరాజనం పలికారు. ఓం నమో నారాయణా అంటూ నినాదాలు చేశారు. పుష్కరిణి చుట్టూ విద్యుద్దీపలక ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఏఈఓ రవి, సూపర్డెంట్ ముని శంకర్, సురేష్ కుమార్ ఆలయ అధికారి సురేష్ కుమార్, షరాబు బాబు సురేష్ , మల్లికార్జున, భాస్కర్, మురళీమోహన్, భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

# 12న బిజెపి సభను విజయవంతం చేయండి

**కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి సురేంద్ర రెడ్డి**



**వాకాడు, మేజర్ న్యూస్** ఈనెల 12 న తిరుపతి లో జరిగే బిజెపి సభలో బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొంటారని, సభను విజయవంతం చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి సురేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వాకాడు లో ఇరిగేషన్ అతిథి గృహంలో మండల బిజెపి అధ్యక్షుడు తూపిలి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వేమా రెడ్డి సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షులు మాధవ్ తొలిసారిగా తిరుపతి సభలో పాల్గొంటున్నారని ఉమ్మడి నెల్లూరు జిల్లా నుండి కార్యకర్తలు నాయకులు స్వచ్ఛందంగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లాకు వస్తున్నారు అన్నారు, ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పై చర్చిస్తారన్నారు , తిరుపతిలో లీలామహల్ సర్కిల్ వద్ద శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం నుండి ర్యాలీ తో సభ ప్రారంభం అవుతుందని సురేంద్ర రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల బిజెపి అధ్యక్షులు తుపిలి చంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.కృష్ణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ మండల బిజెపి అధ్యక్షులు వల్లి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కదూరు వెంకయ్య, మైనార్టీ నాయకులు గౌస్ బాషా, నాయకులు ప్రసాద్, రాకేష్ తదితరులు ఉన్నారు. అనంతరం బిజెపి బృందం మహిళలకు కరపత్రాలను పంపిణీ చేశారు.

## తెలుగుదేశం నాయకుడి కుటుంబంపై దాడి

**గూడూరు, మేజర్‌న్యూస్** తీరప్రాంత గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకుడి కుటుంబంపై మత్స్యకారులు దాడి చేయడం సంచలనం రేపింది. చిల్లకూరు మండలంలోని మోమిడి గ్రామంలో మత్స్యకారులకు ప్రభుత్వం అందించే సాయం నమోదులో నెలకొన్న వివాదం ఆ కుటుంబంపై దాడికి దారితీసినట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలో మత్స్యకారులు పడవల నమోదులో అవకతవకలు పాల్పడుతున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకుడు జాకీర్ మత్స్య శాక అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మత్స్యకారులను దీనిపై అధికారులు ప్రశ్నించడంతో తమపై ఫిర్యాదు చేసిన వారితోనే చర్చిస్తామంటూ జాకీర్ ఇంటికి వెళ్లిన మత్స్యకారులు అతను ఇంటిలో లేక పోవడంతో అడ్డు వచ్చిన మహిళలపై దాడి చేసినట్లు తెలిపారు. మత్స్యకారుల దాడిలో ఇద్దరు మహిళలు గాయపడగా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించినట్లు పేర్కొన్నారు. దాడి ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు.

## ఇస్రోలో మాక్ డ్రిల్ నిర్వహించిన భద్రత బలగాలు

**తడ, మేజర్ న్యూస్:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శ్రీహరికోట షార్ నందు అర్ధరాత్రి భద్రతా బలగాలతో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్ లో సిఐఎస్ఎఫ్ బలగాలు, ఆక్టోపస్ బలగాలు, రాష్ట్ర పోలీసులు కలిసి నిర్వహించారు తీవ్రవాద దాడుల పరిస్థితుల్లో స్పందనకు సంబంధించిన అన్ సైట్ ఎమర్జెన్సీ ప్రిపరేషన్ పై ఈ మాక్ డ్రిల్ చేపట్టారు, తీవ్రవాదులపై ఎటువంటి అవాంఛనీయ కఠినమైన ఎదుర్కోవడానికి భద్రతా సిబ్బంది సిద్ధంగా ఉన్నారని రూపించడానికి ఈ డ్రిల్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీహరికోట సివిల్ పోలీస్ సిబ్బంది, సిఐఎస్ఎఫ్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## తానంకి చొరవతో అగచాట్లకు టాటా!

**చిల్లకూరు, మేజర్‌న్యూస్** మండల కేంద్ర చిల్లకూరులో అభివృద్ధికి దూరంగా నిర్లక్ష్యానికి నెలవుగా ఉన్న కాలనీ తానంకి నానాజి చొరవతో అక్కడ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా అధికారుల నిర్లక్ష్యంతో ముళ్ల చెట్లు, కపంలతో అడవిలా తయారైన కాలనీలో పెంచలకోన దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ తానంకి నానాజి స్వంత నిధులు వెచ్చించి ముళ్ల కంపలు, చెట్లు తొలగించి శుభ్రం చేయించారు. దీంతో ఆప్రాంతంలో భయాందోళన మధ్య ఉన్న స్థానికులు ఇకపై పాములు ఇతర విష జంతువుల నుంచి ఎటువంటి భయం లేదని నానాజికి కృతజ్ఞతలు తెలిపారు. పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ కొండా రామచంద్రారెడ్డి దగ్గరుండి జెసిబితో పనులు చేయించారు.



## నవోదయ ప్రవేశ పరీక్షకు 23న తుది గడువు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జవహర్ నవోదయ విద్యాలయలో 2026 -27 విద్యా సంవత్సరానికి సంబంధించి 9వ, 11వ తరగతి ప్రవేశాలకు గడువు ఈనెల 23వ తేదీతో ముగియనున్నట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు 2025-26 విద్యా సంవత్సరంలో ఏదైన ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యా సంస్థల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు 9వ తరగతిలోనూ, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 11వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలియజేశారు. పూర్తి వివరాల కొరకు 8688888802 , 93999 76999 ఫోన్ నంబర్ల కానీ వరదరాజనగర్‌లోని విశ్వం సైనిక్ నవోదయ పోటీ పరీక్ష కేంద్రంను సంప్రదించాలని కోరారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో డి ఫార్మసీ అడ్మిషన్లకు దరఖాస్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డీ ఫార్మసీ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీటీడీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ ఉత్తీర్ణులైన ఆసక్తిగల విద్యార్థినులు కళాశాలలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు ఈనెల 9వ తేదీ నుంచి అందుబాటులో ఉంటాయని, ఈనెల 19వ తేదీలోపు విద్యార్థినులు దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుందని తెలియజేశారు. కళాశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థినులకు ఉచిత హాస్టల్, భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9299008151, 9247575386, 8978993810 నంబర్ల నందు సంప్రదించాలని సూచించారు.

### ఎమ్మెల్యే గారూ అంబేద్కర్ భవన సమస్యను
# సీఎం గారికి విన్నవించండి

**- మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ ఆవల దాస్**



**తడ, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణంలో ఆర్డీవో కార్యాలయం పక్కన ఈ స్థలం లో అక్కడ ఉన్న అడ్డం కులను తొలగించి అంబేద్కర్ భవనం నిర్మించాలని సూళ్లూరుపేట నియోజవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ కి మరియు సూళ్లూరు పేట మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య కు మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ ఆవాల దాసు వినతి పత్రం సమర్పించిన విషయం విధితమే. అయితే ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఇటీవల కలిసి సూళ్లూరుపేట నియోజకవర్గం లో పలు సమస్యలపై వివరించారే కానీ అంబేద్కర్ భవనంపై మాట్లాడక పోవడం చాలా బాధాకరమని, ఎస్సీ నియోజకవర్గం తరపున ఎమ్మెల్యేగా నిలిచిన విజయ శ్రీ ఎస్సీలకు అవసర మైన అంబేద్కర్ భవన విషయమై సీఎం దృష్టికి విన్నవించినట్లు లేదని ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి సూళ్లూరుపేటలో అంబేద్కర్ భవన నిర్మాణం కు అవసరమైన ఫండ్ సాంక్షన్ చేసి భవన నిర్మాణం విషయమై వివరించాలని, త్వరితగతిన భవన నిర్మాణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ ఆవల దాసు పత్రికా ముఖంగా తెలియజేశారు. కావున ఎమ్మెల్యే స్పందించి సూళ్లూరుపేటలో అంబేద్కర్ భవన నిర్మాణాన్ని చేపట్టేందుకు చొరవ తీసుకోవాలని ఆవల దాసు కోరారు.



## బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శిగా నాశిన

**గూడూరు, మేజర్‌న్యూస్** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నాశిన భాస్కర్‌గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్‌కుమార్ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం అందిన ఉత్తర్వుల మేరకు రాష్ట్ర కార్యదర్శి బాస్కర్‌గౌడ్ పార్టీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బిఎస్‌పి నాయకులు భాస్కర్‌గౌడ్‌కు అభినందనలు తెలిపారు.

## డ్రైవర్ రాయుడు హత్య కేసులో కోట వినుతకి బెయిల్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత డ్రైవర్ రాయుడు హత్య కేసులో బెయిల్ మంజూరు కావడం జరిగింది. జూలై 7 వ తేదీ జనసేన శ్రీకాళహస్తి ఇంచార్జ్ వినూత కోట వినుత డ్రైవర్ శ్రీనివాస అలియాస్ రాయుడు హత్య జరగడం జరిగింది. చెన్నై సెవెన్ వెల్స్ పోలీసులు విచారణలో జనసేన పార్టీ నాయకులను 5 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. కోట చంద్రబాబు ఎ 1. ఎ 2 షేక్ తాసర్. ఎ 3 వినుత కోట. ఎ 4 శివకుమార్. ఎ 5. గోపి లను తమిళనాడు పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపడం జరిగింది. ఈ కేసులో ఏ 3 గా ఉన్న కోట వినుత ఆగస్టు 6 వ తేదీ బెయిల్ పై విడుదల అవ్వడం జరిగిందని తెలుస్తున్నది. కోర్టు అనుమతించే వరకు ప్రతిరోజు ఉదయం 10 గంటలు లోపు సెవెన్ వెల్స్ పోలీస్ స్టేషన్లో సంతకాలు చేయాలంటూ బెయిల్ ఆర్డర్ లో కోర్టు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలుస్తున్నది.

## ఆలయాల్లో వరలక్ష్మి వత్రం శోభ

**గూడూరు, మేజర్‌న్యూస్** పట్టణంలో వరలక్ష్మి వ్రతంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శుక్రవారం వరలక్ష్మి వ్రతం మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాల్లో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. ప్రధానంగా పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం. రాజరాజేశ్వరి ఆలయాల్లో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీనికితోడు వెంకటేశ్వరస్వామి ఆయలం, శివాలయం, సాయిబాబ గుడిలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయాల్లో తీర్థ ప్రసాదాలు అందచేశారు.



## శ్రీకాళహస్తి కనకదుర్గమ్మకి విశేష అభిషేకాలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం కనకదుర్గమ్మ ఆలయం కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రతిరోజు అమ్మవారికి అభిషేకాలు నిర్వహిస్తారు శుక్రవారం మంగళవారం విశేషంగా అలంకరణ అభిషేకం నిర్వహిస్తారు. సుగంధ ద్రవ్యాలతో వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణ దీపారాధన విశేషంగా అలంకరించారు. భక్తులు ఇతర ప్రాంతాలు నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారి ఆశీర్వాదం భక్తులు పోటీపడ్డారు భక్తులు తీర్థం గంధం తీసుకుని ఈ కార్యక్రమంలో సి పవన్ కుమార్. సునీత. సి కీర్తన. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాజీపేట సెక్షన్‌లో 9 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం

## - స్మగ్లర్ అరెస్టు.. అక్రమ రవాణాకు ఉపయోగించిన కారు స్వాధీనం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కడప జిల్లా ఖాజీపేట సమీపంలో ఒక ఎర్రచందనం స్మగ్లర్ ను అరెస్టు చేయడంతో పాటు, అతని వద్ద నుంచి 9ఎర్రచందనం దుంగలు, స్మగ్లింగ్ కు ఉపయోగించిన కారును టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ ఎస్ ఐ మురళీధర్ రెడ్డి టీమ్ స్థానిక ఎఫ్బీఓ లింగా నాయక్ తో కలసి శనివారం రాత్రి నుంచి ఖాజీపేట పరిధిలో కూంబింగ్ చేపట్టారు. పత్తూరు సమాధులు చేరుకునే సరికి ఒక కారులో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టే సమయానికి వారు పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతనిది తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతని నుంచి 9ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. అతనిని దుంగలతో పాటు, తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. హెడ్ కానిస్టేబుల్ సుబ్రమణ్యం రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# నాయుడుపేట లో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని ఆయా అమ్మవారి నాయుడుపేట పట్టణంలో వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించిన మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనేక ప్రాంతాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయాల్లో శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రత పూజలుసుమంగళి స్త్రీలు అష్టలక్ష్ముల అనుగ్రహం కోసం మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గ్రామదేవత పోలేరమ్మను 25, 108 డజన్ల గాజులతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గాజుల అలంకరణలో ఉన్న అమ్మన్ని ని దర్శించుకునేందుకు మహిళా భక్తులు వేకువజాము నుంచే బారులు తీరారు. దేవదాయ శాఖ ద్వారా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు చోటు చేసుకోకుండా అవసరమైన చర్యలు చేపట్టి పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణంలోని అంకాలమ్మ ఆలయం, మానసా దేవి ఆలయం తదితర ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు.

# కాణిపాకం బ్రహ్మొత్సవాలలో భక్తులకు మౌలిక వసతులు

## - ఆలయ ఈఓ పెంచల కిషోర్



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల 27 వతేది బుధవారం నుంచి సెప్టెంబర్ 16 వతేది మంగళవారం 21 రోజులు పాటు అత్యంత వైభవంగా జరుగ నున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు సూదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చె భక్తులకు సౌకర్యార్థం మౌ లిక వసతులు కలిస్తున్నట్లు ఆలయ ఈవో పెంచల కిషోర్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఈవో సాంబార్ లో కాణిపాకం స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పై విలేకరులు సమా వేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆలయ ఈఓ పెంచల కిషోర్ అట్లాడుతూ ఈనెల 27 వతేది బుధవారం వినాయక చవితి తో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభంగా నిర్వహించ డానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో తెలిపారు.






స్వామి వారి వార్షిక బ్రహ్మొత్సవాలకు వివిధ సూధురా ప్రాంతాల నుంచి తరలి వచ్చే ప్రతి భక్తుని స్వామివారి దర్శన భాగ్యం తోపాటు,అవసరమైన స్వామి వారి ప్రసాదాలు,లడ్లు, వడలు, పులిహోర,కొరత లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అదేవిధంగాభక్తులకు తాగు నీరు ఉచిత అన్నదానం ,వైద్య సౌకర్యం పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గ కుండా తగు చర్యలు తీసుకొంటుమన్నారు. ఈనెల 5 వతేది మంగళవారం జిల్లా లోని వివి ధ శాఖ ల అధికార్లుతో స్వామివారి వార్షిక బ్రహ్మొత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగ కుండా విజయ వంతం చేయడానికి సమన్యాయకమిటీ సమావేశం చిత్తూరు ఆర్డీఓ అధ్యక్షతన నిర్వహించిన సంగతి తెలిసిందే అన్నారు. ఈసమావేశంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ ,పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికి రి మురళీమోహన్ లు ముఖ్య అతిధులుగా హాజరై స్వామి వారి వార్షిక బ్రహ్మొత్సవాల్లో పలు శాఖ అధికారులు భక్తులకు ఎలాంటి ఆ సౌకర్యాలు కలగకుండా సమన్యాయం తో పనిచేయాలని అధికార్లు ను ఆదేశించారు అని అన్నారు. స్వామి వారి వార్షిక బ్రహ్మొత్సవాల్లో భాగంగా ఈనెల 27 వతేది బుధవారం వినాయక చవితి,2025 సెప్టెంబర్ 3 వతేది ఆదివారం రథోత్సవం, సెప్టెంబర్ 11 వతేది గురువారం కల్పవృక్ష వాహనం, సెప్టెంబర్ 13 వతేది శనివారం, సెప్టెంబర్ 16 వతేది మంగళవారం వంటి ప్రధాన ఉత్సవాలలో భక్తులు భారీగా తరలి వచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులు సౌకర్యార్థం తిరుపతి నుంచి కాణిపాకం ,చిత్తూరు నుంచి కాణిపాకం కు ప్రత్యేక బస్సులు సోకర్యం కల్పిస్తున్నట్లు ఆలయ ఈవో పెంచల కిషోర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఎఈఓ రవీంద్ర బాబు, ఎస్పీ కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరులోని గిరింపేట శ్రీ దుర్గమ్మ తల్లిని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శుక్రవారం దర్శించుకున్నారు. దేవస్థాన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అమ్మవారిని, స్వామివారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా శ్రీదుర్గాంబ దేవస్థానం దసరా బ్రహ్మో త్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనో హర్, గురజాల జీవన్, అట్లూరి శ్రీనివాసులు, ఇతర నాయకులు, దేవస్థా నం ఈవో, కమిటీ సభ్యులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.



# రేణిగుంటలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు

## - ఫ్యాక్టరీని సీజ్ చేసిన అధికారులు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** నిబంధనలకు విరుద్ధంగా తినుబండారాలు తయారీ చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు రేణిగుంటలో మెరుపు దాడులు నిర్వహించారు. శుక్రవారం రమణ విలాస్ కూడలి సమీపంలో ఉన్న ఎఫ్బి ఫుడ్స్ ఫ్యాక్టరీ పై ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా జాయింట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు, లీగల్ మెట్రాలజీ కంట్రోలర్ సుధాకర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి తనిఖీలు చేపట్టారు. ఎఫ్ బి ఫ్యాక్టరీలో ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలను గురించి పరిశీలించి నిల్వ ఉంచిన ప్రాంతాలు నిర్వహణ లేబులింగ్ సమాచారం శుభ్రతా ప్రమాణాలపై తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా జాయింట్ ఫుడ్ కంట్రోలర్ రామచంద్రరావు మాట్లాడుతూ ఎఫ్‌బి ఫ్యాక్టరీ పేరుతో రెండు సంవత్సరాలుగా లైసెన్సు లేకుండా కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. కాలం చెల్లిన నాసిరకం పిండి వాడుతున్నారని గుర్తించామన్నారు.ఎఫ్ బి ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం వలన రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఫ్యాక్టరీని తక్షణమే తక్షణమే మూసివేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రజా ఆరోగ్యానికి హానికరం కలిగించే విధంగా వ్యవహరించడంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేణిగుంట ప్రాంతంలో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని సంస్థలపై ఇంకా తనిఖీలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. లీగల్ మెట్రాలజీ కంట్రోలర్ సుధాకర్ మాట్లాడుతూ... ఎఫ్ బి ఫ్యాక్టరీలో తయారయ్యే ఆహార పదార్థాలలో భయంకరమైన సింథటిక్ రసాయనాలు కలుపుతున్నారని మండి పడ్డారు. ఇక్కడ తయారైన ఆహార పదార్థాలను తింటే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. ఆహార పదార్థాలలో వాడాల్సిన మోతాదుల కంటే రసాయనాలు ఎక్కువ వాడుతున్నారని తెలిపారు. సింథటిక్ రసాయనాల వలన భయంకరమైన క్యాన్సర్ వస్తుందనీ తక్షణమే ఆహార పదార్థాల వినియోగంలో సింథటిక్ రసాయనాలను ఆపివేయాలని యాజమాన్యానికి సూచనలు చేశారు. తన చేతులకు అంటుకున్న రసాయనాలు రంగు ఎంత ప్రమాదకరమైనదో చూపించారు.ఈ దాడుల్లో ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్, లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్, జాయింట్ కమిషనర్ పూర్ణచంద్రరావు, డిపార్ట్మెంట జాయింట్ కంట్రోలర్ పి సుధాకర్, డిప్యూటీ కంట్రోలర్ జీవీ సుబ్బారెడ్డి, అసిస్టెంట్ కంట్రోలర్ స్వామి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# వర్షాలకు వృక్షం కూలి పంట నష్టం

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో ఓ భారీ వృక్షం కూలడంతో టమాటా పంటకు భారీ నష్టం వాటిల్లినదని మద్దలకుంట గ్రామానికి చెందిన రైతు ముని రెడ్డి తెలిపారు. రైతు పొలం పక్కనే గల వంక వంకను పూడ్చివేసి రోడ్డు వేయడంతో నీరు పంట పొలాలపై వచ్చి నీటి తాకిడికి పాత భారీ చెట్టు పొలం పైన పడటంతో పంట మొత్తం నేలకొరిగిందని రైతు మునిరెడ్డి వాపోయాడు.గతంలో టమాటాకు సరైన రేటు లేకపోవడంతో భారీగా నష్టాలను కూడికపోయానని దేవుడు కరుణించి ప్రస్తుతం టమాటా పంటకు గిట్టుబాటు ధర రావడంతో కష్టాల నుంచి అప్పుల నుంచి గట్టెక్కు దామనే సమయంలో ఇలా జరగడం తో దిక్కుతోచని స్థితిలో ఉన్నానని కన్నీటి పర్యంతమయ్యాడు.



# సంప్రదాయ వైద్యాల బలోపేతానికి కేంద్ర ప్రభుతం తీసుకొన్న చర్యలేంటి - ఎంపి గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆయుర్వేదం, సిద్ధ, యునానీ, హెూమియోపతి వంటి సంప్రదాయ ఆయుష్ వైద్య విధానాలను దేశవ్యాప్తంగా అభివృద్ధి చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై వివరాలు తెలుపాలని తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి కోరారు. సంప్రదాయ వైద్యాలను ఆధునిక వైద్యంతో కలిపి వాడటం ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతోందని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా దీన్ని ప్రోత్సహిస్తోందని పేర్కొంటూ, ఈ రెండు విధానాలను సమన్వయం చేయడానికి క్లినికల్ ట్రయల్స్, శాస్త్రీయ పరిశోధనలు, విభిన్న వైద్య రంగాల మధ్య సమన్వయం, సహకారం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, శాస్త్రీయ ఆధారాల లోపం వల్ల ఆయుష్‌కు విశ్వసనీయత పొందడంలో అడ్డంకిగా మారిందా వంటి విషయాల తోపాటుగా గత ఐదేళ్లలో ఆయుష్ పరిశోధన, క్లినికల్ పరీక్షల కోసం కేటాయించిన నిధులు గురించి వివరాలు కోరారు. ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆరోగ్య శాఖా సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ సమాధానం ఇచ్చారు. ఆయుష్ వైద్యాన్ని అభివృద్ధి చేయడానికి వివిధ కార్యకలాపాలకు ఆర్థిక సహాయం అందిస్తోందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల స్థాపన, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆయుష్ విభాగాల ఏర్పాటు, పాత ఆయుష్ ఆసుపత్రుల అభివృద్ధి తోపాటు కొత్త ఆయుష్ డిస్పెన్సరీల నిర్మాణం చేపట్టామని తెలియజేసారు. అలాగే 10,30,50 బెడ్లతో ఆయుష్ ఆసుపత్రుల స్థాపన, అవసరమైన మందుల సరఫరా, ప్రజారోగ్య కార్యక్రమాలు, మరియు ఆయుష్ విద్యా సంస్థల నిర్మాణం వంటి పనులు చేపడుతోందన్నారు. భారత ప్రభుత్వం ఆయుర్వేదం, సిద్ధ, యునానీ, హెూమియోపతి వంటి సంప్రదాయ వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని పేర్కొన్నారు. వాటిని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ప్రోత్సహిస్తోందని తెలిపారు. దీనిలో



భాగంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ సాంప్రదాయ వైద్య కేంద్రాన్ని జాంనగర్ లో స్థాపించిందన్నారు. ఆయుష్ యొక్క పరిశోధనా మండళ్లు కేంద్ర ఆయుర్వేద శాస్త్ర పరిశోధనా మండలి, కేంద్ర యునానీ వైద్య పరిశోధనా మండలి, కేంద్ర హెూమియోపతి పరిశోధనా మండలి, కేంద్ర సిద్ధ వైద్య పరిశోధనా మండలి దేశంలోని ప్రముఖ వైద్య, శాస్త్రీయ సంస్థలతో కలిసి క్లినికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నాయని స్పష్టం చేశారు. ఎయిమ్స్, నిమ్హాన్స్, ఐఎల్‌బిఎస్, ఎసిటిఆర్‌ఈసి, ఐఐటీలు వంటి సంస్థలతో కలిసి సమగ్ర వైద్య విధానాలపై పరిశోధన జరుపుతున్నట్లు తెలియజేసారు. ఆయుష్ విధానాలు శాస్త్రీయ ఆధారాలతో నడుస్తున్నాయని, ఈ పరిశోధనల వివరాలు ఆయుష్ రీసెర్చ్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ఆయుష్ మంత్రిత్వ శాఖలోని పరిశోధనా మండళ్లు పరిశోధనలు, క్లినికల్ ట్రయల్స్, ఆయుష్ వైద్యం యొక్క ప్రభావశీలతను నిరూపించడానికి గణనీయమైన నిధులు ఖర్చు చేశాయని తెలిపారు. ఇందుకోసం గత అయిదు సంవత్సరాలలో ఈ సంస్థలకు రూ.3,665 కోట్ల నిధులు కేటాయించగా, అందులో దాదాపు రూ.3,572 కోట్లు వినియోగించారని పేర్కొన్నారు.

# నేడు మహతిలో పౌరాణిక, సాంఘిక నాటికల ప్రదర్శన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సుబ్బరాజు నాట్య కళాపరిషత్ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో శనివారం ప్రదర్శించే పౌరాణిక, సాం ఘిక నాటికలను ప్రదర్శనలకు కళాకారులు, కళాభిమానులు ప్రజలందరు పాల్గొని జయప్రదం చేయాలని




ఆ పరిషత్ అధ్యక్షుడు కోనేటి సుబ్బరాజు పిలుపు నిచ్చారు. ప్రకాశం రోడ్డులోని సుబ్బరాజు నాట్య కళాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాటక కళా వికాసమే లక్ష్యంగా సుబ్బరాజు నాట్య కళాపరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనేకాక రాష్టేతర ప్రాంతాల్లో సైతం నాటక ప్రదర్శనలు చేపడుతూ కళాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం నాటక కళకు పూర్వవైభవం తీసుకురావాలనే సంకల్పంతో ఆధునాతన హంగులతో కూడిన సెట్టింగ్స్ నాటకాలను గ్రామీణ ప్రాంతాల జనం వద్ద ప్రదర్శిస్తూ ప్రజా ఆదరణ పొందుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మహతి కళాక్షేత్రంలో శనివారం సాయంత్రం 4.30 గంటలకు 'అహెూ... ఆంధ్రభోజ' పద్యనాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. అలాగే రాత్రి 8 గంటలకు విశాఖ భద్రం ఫౌండేషన్ వారిచే దొండూ... దొందే' సాంఘిక నాటిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహతిలో చేపట్టే నాటక ప్రదర్శనలకు ప్రజలందరూ హాజరై తిలకించి నాటక కళను, కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఈ సమావేశంలో సుబ్బరాజు నాట్య కళాపరిషత్ ఉపాధ్యక్షులు ఆమూరి సుబ్రమణ్యం, కె. రాధాకృష్ణ, సంయుక్త కార్యదర్శులు చంద్రబాబు, మేకల గంగయ్య, కోశాధికారి బి.గోపాల్. హారిక, కేశవులు పాల్గొన్నారు.





# నిండు కుండలా పొంగి పొర్లుతున్న మేకలచిన్నపల్లి నాయన చెరువు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకల చిన్నేపల్లి వద్ద గల నాయన చెరువు నిండుకుండలా మారింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి చెరువు నిండి మొరవ దశకు వచ్చింది. గ్రామానికి సమీపంలోనే చెరువు ఉండటంతో శివారు ప్రాంత ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ కొండలు అడవి ప్రాంతం కావడంతో కొద్దిపాటి వర్షానికి చెరువు నిండి మరవ దశకు వచ్చిందని గ్రామస్తులు అంటున్నారు అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాల్సి ఉంది.

# బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేక విశేష పూజలు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో అభిషేక విశేష పూజలు నిర్వహించారు. శ్రావణమాసం శుక్రవారం ఆలయంలో పలు కార్యక్రమాలు జరిగాయి. ఉదయాన్నే అమ్మవారికి వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. రాహుకాల సమయంలో దంపతుల సమక్షం నందు విశేష అభిషే కాలు చేశారు. చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. పాత కళ్యాణ కట్ట వద్ద అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి

## - ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే నాని

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తునట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆరు మండలాల నుంచి వచ్చిన ప్రజలు నుండి అర్జీలు స్వీకరించి ఎదుర్కొంటున్న సమస్యను విన్న ఎమ్మెల్యే. ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు....చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి సోమవారం నిర్వహించి ప్రజా వేదిక అధికారులు చేపట్టే సమస్యల పరిష్కార వేదికకు అనుగుణంగా ప్రతి శుక్రవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. గత పాలకులు అనుసరించిన దుర్మాగవు విధానాలతో పల్లెలలో ప్రశాంతత లేకుండా సమస్యలతో సతమతమవుతున్నారని చెప్పారు.నాటి విధ్వంసక పాలన దుష్ఫలితం నేటికీ కూడా ప్రజలను వెంటాడుతున్నదని వాపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టి,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతో మంచి ప్రభుత్వం మంచి పాలన ప్రజలకు అందించాలనే యువ నాయకుడు ఐటి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ పట్టుదలతో



ప్రజలు పడుతున్న కష్టాల నుంచి బయట పడాలని ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు .అధినాయకత్వం ఆదేశాలతో అనుక్షణం ప్రజా సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి తాను అంకితభావంతో పని చేస్తున్నానన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎక్కడ కూడా రాజకీయ కక్షలకు వర్గ విభేదాలకు ప్రాంతాల తారతన్యానికి తావు లేదన్నారు. అధికారులందరూ ప్రజలు అందించిన వినతి పత్రాలను శాఖల వారీగా పరిశీలించి పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశిస్తున్నట్లు చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గంను సమస్యల రహిత తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని .ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కూటమి పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వేడుకగా వరలక్ష్మీవ్రత పూజలు

**- నగరంలోని ఆలయాల్లో వ్రత పూజలకు హాజరైన మహిళలు, భక్తులు**
**- ప్రత్యేక అలంకరణలో గంగమ్మ దర్శనం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రావణ మాసంలో అత్యంత భక్తి ప్రపత్తులతో మహిళలు అమ్మవారి ఆలయాల వద్ద వరలక్ష్మీవ్రత పూజలు అత్యంత వేడుకగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా నగరంలోని శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయం, కొత్తవీధిలోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయం, కొర్లగుంటలోని కొల్హాపురి మహాలక్ష్మి ఆలయం, పాత తిరుచానూరు రోడ్డులోని శ్రీఅంకాలమ్మ ఆలయం, లక్ష్మీపురం సర్కిల్లోని శ్రీఅన్నపూర్ణ అమ్మవారి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీవ్రత పూజలు వేడుకగా చేపట్టారు. ఉదయం 8 గంటల నుంచి ఆరంభమైన వరలక్ష్మీవ్రత పూజలకు మహిళా భక్తులు హాజరై అమ్మవారిని కొలుస్తూ వ్రత పూజలు ఆచరించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ వరలక్ష్మీవ్రత పూజలు చేపట్టారు. వ్రత పూజలు అనంతరం భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు, రవికె, పూలు ప్రసాదాలుగా అందజేశారు. ఇందులో భాగంగా శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఉదయం 7 గంటలకు గంగమ్మ తల్లికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల గాజులతో సర్వాంగసుందరంగా



అలంకరించి కొలువు తీర్చారు. ఆలయంలోని మండపంలో అమ్మవారి ఉత్సవమూర్తిని కొలువు తీర్చి అర్చకులతో వరలక్ష్మి వ్రతం చేపట్టారు. ఈ వ్రత పూజలకు సుమారు రెండు వేలమందికి పైగా భక్తులు పాల్గొని వ్రత పూజలు ఆచరించి భక్తి శ్రద్ధలతో అమ్మవారిని కొలిచి ప్రార్థించారు. అనంతరం అమ్మవారి దర్శనం కల్పించారు భక్తులకు ఆలయ ఈవో ఏ.జయకుమార్ ఆధ్వర్యంలో ప్రసాదాలు వితరణ చేశారు. అలాగే నగరంలోని ప్రజలు నివాసాలలోనే వ్రత పూజలు చేసుకొని ముత్తైదువులు వాయనాలు అందించి వ్రత పూజలు జరుపుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

**రామచంద్రపురం మేజర్‌న్యూస్:** భక్తిశ్రద్ధలతో మహిళలు శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని చేసుకున్నారు. ఉదయం మహిళలు అమ్మవారి ప్రతిమను ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాలు అమ్మవారి వ్రతాన్ని నోముకునారు. రాయల్ చెరువు పేటలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి దంపతులు



తన ఇంటిలో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా శ్రీ శక్తి పీఠాధిస్వరి శ్రీ రమణానంద భారతి వచ్చి వరలక్ష్మి వ్రతం లో పాల్గొన్నారు వేదమంత్రాలు పూర్ణకుంభంతో తిరుమల్ రెడ్డి దంపతులు స్వాగతం పలుకారు అనంతరం మాతాజీ ఆశీస్సులు పొందారు వ్రతానికి వచ్చిన ముత్తైదువులకుపసుపు కుంకుమ లతో సారి నందించి ఆశీస్సులు పొందారు.




## శ్రీకాళహస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణ మేళా

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సిబ్బంది శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలో వ్యాపారస్తులకు రుణమేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు శ్రీకాళహస్తి పట్టణంలో పురవీధులలో ప్రచారం నిర్వహిస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకలైనటువంటి ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధాన మంత్రి ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ పథకాలను ముఖ్యంగా ఎస్బీఐ కొత్తగా ప్రవేశపెట్టిన బిఆర్ఇ (బిజినెస్ రూల్ ఇంజిన్) పథకం గురించి వివరిస్తూ, ఈ పథకంలో వ్యాపారస్తుల యొక్క జీఎస్టీ, ఐటీ రిటర్న్స్ అనుసరించి కంప్యూటర్ ద్వారా ఒకే ఒక్క గంట వ్యవధిలో రుణం మంజూరు చేస్తుంది. అందుకు రూ.2 కోట్ల రుణం వరకు ఎటువంటి ఆస్తి తనఖా పెట్ట నక్కర లేదు. వ్యాపారస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఫణి కుమార్, ఏడీబీ శాఖ చీఫ్ మేనేజర్ మోహన్ రాజు తెలిపారు. కార్యక్రమంలో ఎస్బీఐ శ్రీకాళహస్తి అన్ని శాఖల ఉద్యోగులు, దేవస్థానం, స్కిట్, కోవనూరు శాఖలు సిబ్బంది పాల్గొన్నారు.

## టిటిడి అనుబంధ ఆలయాలలో ఘనంగా సౌభాగ్యం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆగష్టు 8వ తేదీ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా 52 టిటిడి అనుబంధ ఆలయాలలో సౌభాగ్యం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సౌభాగ్యవతులకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు, పుస్తక ప్రసాదాలు అందించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలోని టీటీడీకి ఆలయాలలో సౌభాగ్యవతులకు గాజులు, కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, పసుపు దారాలు, శ్రీ పద్మావతీ అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించారు. తిరుచానూరు, నారాయణవనం , శ్రీకాకుళం, కార్వేటినగరం, దేవుని కడప, ఒంటిమిట్ట, హైదరాబాద్, సీతంపేట, పిఠాపురం, కీలపట్ల, అనంతవరం, రాజాం, సరిమల్లె, అమరావతి, విజయవాడ తదితర 52 ఆలయాల్లో సౌభాగ్యం కార్యక్రమం కింద సౌభాగ్యవతులకు గాజులు, కుంకుమ, పసుపు దారాలు, కంఃణాలను స్థానిక అధికారులు, శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు. దాతల సహకారంతో 8 లక్షల గాజులు, 1.60 లక్షల కంకణాలు, 1.60 లక్షల పసుపు దారాలు, 1.60 లక్షల అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించారు. ఆయా ఆలయాలకు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పాపా నాయుడు పేటలో వైభవంగా అర్జున తపస్సు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాపానాయుడు పేటలో శ్రీ ద్రౌపది సమేత శ్రీ ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలలో సందర్భంగా వరలక్ష్మి వ్రతం శుక్రవారం రోజున అర్జున తపస్సు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. బోయవాని రూపంలో పార్వతీ పరమేశ్వర్లు వచ్చి ఓపందిని బాణంతో వేటాడి ఇది నాది అని చెబితే,అర్జునుడు నేను మొదట బాణం వేసి చంపినాను అని గొడవ పడి, యుద్ధం చేయగా బోయవాడు గెలవగా అర్జునుడు అతని పాదాలపై పడి నమస్కరించగా శివ పార్వతులు ప్రత్యక్షుమైయ్యారు. చేనేత సంఘం సభ్యులు, పాపానాయుడుపేట పేట గ్రామప్రజలు, చుట్టు ప్రక్క గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు, 72 మంది సంతానం లేని మహిళలు, భక్తితో సంతానం కలగాలని కోరుకున్నారు. అర్జున స్వామి తపస్సు పైకి ఎక్కి విబూతి, నిమ్మ పండ్లు చల్లాడు. భక్తులు, మహిళలు ఎగబడి ఆ నిమ్మ పండ్లును వీపుదుని ఏరుకున్నారు.

## రాఖీ శుభాకాంక్షలు తెలియజేసిన తేదేపా నేత డాక్టర్ దార అంకయ్య



ఓజిలి, మేజర్ న్యూస్: రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య శుభాకాంక్షలు తెలిపారు. అన్నా, చెలెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య అనుబంధం, ఆప్యాయతకు ప్రతిరూపం రక్షాబంధన్ అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోడబుట్టిన అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్(రాఖీ పౌర్ణమి) పండుగ సందర్భంగా ప్రజలందరికీశుభాకాంక్షలు తెలిపారు.మహిళలను గౌరవించుకోవడం మన సంస్కృతి అని అన్నారు. రాఖీ పండుగను ప్రజలంతా ప్రేమానురాగాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని డాక్టర్ దార అంకయ్య పిలుపునిచ్చారు.

## నాయుడుపేటలో నేడు విద్యుత్ అంతరాయం

నాయుడుపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని 33/11కేవీ సబ్‌స్టేషన్ నుండి వెళ్లే అన్ని 11 కెవి ఫీడర్ల లో అత్యవసర మరమ్మత్తుల చేయడం కోసం శనివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ నాయుడుపేట పట్టణ ఏఈఈ ఎం శివ శంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.నాయుడుపేట పట్టణం లోని లోతువానిగుంట,ఎల్ ఎ సాగరం,బీడీ కాలనీ,భూపయ్య కాలనీ,అగ్రహార పేట,పిచ్చిరెడ్డి తోపు,అమరా గార్డెన్,చంద్రమౌళి నగర్,పిచ్చిరెడ్డి తోపు,విజయ గణపతి టెంపుల్ ఏరియా,టీచర్స్ కాలనీ,బాలాజీ గార్డెన్,గాంధీ మందిరం,జైహింద్ కాలనీ,పొగ గొట్టం,గరిడి వీధి,కోళ్ల ఫారం,ఆవని హోమ్స్ ,కాళహస్తి బైపాస్ రోడ్,హెచ్ పి పెట్రోల్ బంక్ ,రాజగోపాల పురం,శ్రీరామ్ నగర్,అశోక్ నగర్,విన్నమాల గేట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. పట్టణ ప్రజలు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# నాయీ బ్రాహ్మణుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం చంద్రబాబు

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం**

**- చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**



**తిరుపతి, క్రైమ్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సెలూన్ షాపులకు 150 నుంచి 200 యూనిట్లకు ఉచిత విద్యుత్‌ను పెంచుతూ రాష్ట్ర కేబినెట్ ఆమోదించి నిరుపేద నాయీబ్రాహ్మణుల జీవితాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగులు నింపారని అదే సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నారని మరోసారి కూటమి ప్రభుత్వం నిరూపించిందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం చెప్పారు. 2024 ఎన్నికల సమయంలో నిరుపేద నాయీ బ్రాహ్మణుల కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్‌ను 200 యూనిట్ల వరకూ అందిస్తానని హామీ ఇచ్చారని ఇచ్చిన మాటకు కట్టుబడి క్యాబినెట్లో ఆమోదించారని కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం ఆధ్వర్యంలో మేళ తాళాలు మంగళ వాయిద్యాల మధ్య నాయి బ్రాహ్మణులు కోలాహలంగా పాలాభిషేకం చేసి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలూన్ షాపులకు నెలకు 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. నాయీ బ్రాహ్మణులకు అందించే ఉచిత విద్యుత్ వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.100.20 కోట్లు ఖర్చు చేయనుందని వివరించారు. అలాగే ఎండోమెంట్ యాక్ట్ ప్రకారం 446 దేవాలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు ఇచ్చే గౌరవ వేతనం రూ.20 వేల నుంచి రూ.25 వేలకు పెంచడం జరిగిందని తెలియజేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని దేవాలయాల పాలక మండళ్లలో నాయి బ్రాహ్మణులు ఒకరికి సభ్యుడిగా అవకాశం కల్పిస్తామని చెప్పడం జరిగింది తెలుగుదేశం పార్టీ బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉంది అనడానికి ఇవే నిదర్శనం అన్నారు. తమ జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారిని నాయి బ్రాహ్మణులు రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘ నగర అధ్యక్షులు జయ కుమార్, ప్రధాన కార్యదర్శి దాము, కోశాధికారి ఉప్పలపాటి శివ, నాయి బ్రాహ్మణ సంఘం మాజీ నగర అధ్యక్షులు సిబ్యాల సుధాకర్, అవిలాల ముని, రామ్ నారాయణ రంగయ్య, టీ మోహన్, ఏ వెంకటరత్నం బాబు, కమల్, ఏ గోపాల్, జయచంద్ర, అరుణాచలం, రామచంద్ర, అధిక సంఖ్యలో నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## జన సురక్ష పథకాలు సద్వినియోగం చేసుకోండి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం జనసురక్ష పథకాలు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ పెద్దపంజాణి బ్రాంచ్ మేనేజర్ సూచించారు. మండలం కొలతూరు పంచాయతీ మద్దలకుంట గ్రామంలో కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల వల్ల బీమా వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మరియు స్టాఫ్, బ్యాంకు మిత్ర నాగరాజ, సంఘమిత్ర జగన్ మరియు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన వర్గాల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

**- మాజీ శాసనమండలి సభ్యులు గౌని వారి శ్రీనివాసులు**

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో వెనుక బడిన వర్గాల వారి కోసం కూటమి ప్రభుత్వం ద్వారా ఎన్నో కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నది అన్నారు. రాష్ట్రంలోని దేవాలయాలలో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు వేతనాలను 25వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. సెలూన్లకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందివ్వడం జరుగుతుందన్నారు. చేనేతలకు 200 యూనిట్ల నుండి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని గీత కార్మికులకు మద్యం షాపులలో బార్లలో 10 శాతం కేటాయింపు జరుగుతున్నదని అన్నారు. మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేయడం జరిగిందన్నారు, మోసకారులకు వేట నిషేధ సమయంలో 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందివ్వడం జరుగుతుందన్నారు. బీసీల అభివృద్ధి కోసం ఎన్నో ఎన్నెన్నో పథకాలను చేపట్టడం జరిగిందన్నారు. సోలార్ విద్యుదీకరణలో బీసీలకు మూడు కిలోవాట్లకు 98 వేల రూపాయలను సబ్సిడీగా ఇవ్వడం జరుగుతున్నదన్నారు. బీసీల గృహ నిర్మాణానికి అదనంగా 50 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బీసీల రక్షణ చట్టం కొరకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల కొరకు అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. అర్హులైన అందరికీ నెలనెలా 4వేల రూపాయలు పింఛను ఇవ్వడం జరుగుతున్నది అన్నారు. పదవుల లో సైతం బీసీలకు పెద్దపీట వేయడం జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తూ ఉంది అన్నారు.

## బిసిఎన్ విద్యాసంస్థల అధినేతకు థేమ్స్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, ప్యారిస్ వారు డాక్టరేట్ ప్రదానం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో విద్యారం గాన్ని అభివృద్ధి చేయడంలో 25 సంవత్సరాల పాటు అహర్నిశలు శ్రమిస్తూ, వేలాది మంది విద్యార్థుల జీవితాలను వెలుగు లోకి తీసుకొచ్చిన బిసిఎన్ విద్యాసంస్థల అధినేత బి.సి. నాగరాజ్‌కి, ప్రపంచ ప్రసిద్ధ థేమ్స్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, ప్యారిస్ వారు గౌరవ డాక్టరేట్ బహుమతి ప్రదానం చేయడం ఎంతో హర్షదాయకం గర్వకారణం మని స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.బి.సి నాగరాజ్ కేవలం విద్యను అందించడం మాత్రమే కాకుండా, పేద, అణగారిన కుటుంబాల విద్యార్థులకు కూడా సాంకేతిక, వృత్తిపరమైన విద్యను అందించి, వారిని సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేశారు. ఆయన స్థాపించిన బి.సి.ఎన్ విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్, డిగ్రీ, నర్సింగ్, జూనియర్ కళాశాల, స్కూల్ స్థాయిల్లో విద్యాసంస్థల నాణ్యతకు మారుపేరుగా నిలుస్తూ, ప్రతి విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం అందిస్తున్నాయి. ఈ విద్యా విప్లవాన్ని గుర్తించిన థేమ్స్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, ప్యారిస్ వారు, బి.సి నాగరాజ్ కి గౌరవ డాక్టరేట్ ను ప్రకటించి ఆయన విద్యా సేవలకు గౌరవం తెలిపారు.ఈ గౌరవం కేవలం ఆయన వ్యక్తిగత విజయమే కాదు బి.సి.ఎన్ విద్యాసంస్థల్లో విద్య అభ్యసిస్తున్న వేలాది మంది విద్యార్థుల, వారి కుటుంబాల గౌరవం, కుప్పం నియోజకవర్గ విద్యా రంగానికి లభించిన ఈ గొప్ప గౌరవం.

## విద్యుత్ వినియోగదారులకు అంతరాయం



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధి యందు టీ.ఎస్ అగ్రహారం గ్రామం నందు కొత్తగా 220 కెవి విద్యుత్ టవర్స్ నిర్మాణానికి రేపటి నుండి మూడు రోజులు పగటిపూట టి.ఎస్ అగ్రహారం గ్రామానికి మాత్రమే ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉండును, టీ.ఎస్ అగ్రహారం గ్రామం విద్యుత్ వినియోగదారులు, ప్రజలు విద్యుత్ శాఖ వారికి సహకరించవలసిందిగా కోరారు. శనివారం విద్యుత్ 220కేవి పలమనేరు సబ్ స్టేషన్లో గల 33కే.వి లైన్లో మరమ్మతులు కారణంగా పలమనేరు అర్బన్, పలమనే రూరల్, గంగవరం, బైరెడ్డిపల్లి మండలంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉండును. కావున ప్రజలు విద్యుత్ వినియోగదారులకు సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.జీవన్ కుమార్ కోరారు.

## రహదారుల దుస్థితి చూడతరమా!



మండల పరిధిలోని ప్రధాన రహదారితోపాటు గ్రామీణ రహదారులు అస్థవ్యస్థంగా తయారైనా ఆర్అండ్బి అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సాగరమాల రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయన్న సాకుతో అధికారులు ఇటు వైపు కన్నెత్తి కూడ చూడడం లేదని విమర్శిస్తున్నారు. సాగరమాల గుత్తేదారు పెద్ద పెద్ద డంపర్లతో మట్టి, ఇసుక, రహదారి నిర్మాణ మిశ్రమాలు తరలిస్తూ ప్రధాన రహదారిని చిద్రం చేస్తున్నారని పేర్కొంటున్నారు. నామమాత్రంగా రహదారిపై వెట్ మిక్స్ తోలి నింపుతూ వాహనదారుల మొహాల్లో దుమ్ము కొడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షం పసడినా ఆ గుంటల్లో నిలుస్తున్న బురద నీళ్లు ద్విచక్ర వాహనదారులపై పడుతున్నాయని పేర్కొంటున్నారు. నాంచారంపేట నుంచి చింతవరం వరకు ప్రధాన రహదారి దారుణంగా తయారైనట్లు పేర్కొంటున్నారు. వరగలి సమీపంలోనూ రహదారిపై పెద్ద గుంటలు తయారై ప్రయాణం నరకంలా మారుతోందని పేర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు రహదారి మరమ్మతులకు చర్యలు తీసుకోవల్సి ఉంది.

చిల్లకూరు, మేజర్‌న్యూస్...

## కాణిపాకం గణనాధుని సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు

**ఐరాల,(మేజర్ న్యూస్).** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారని అంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిలు గోపాల్ కృష్ణా రావు జస్టిస్ తుహిన్ కుమార్‌లు శుక్రవారం ఉదయం వేరు వేరు గా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్ధం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద , ఆలయ ,ఈవో పెంచల కిషోర్ ఎఈఓ ఎస్వీ కృష్ణా రెడ్డి సూపర్ డెంట్ వాసు, వేదపండితులు, అర్చకులు పూర్ణ కుంభలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆశీర్వచన మండపంలో వేదపండితుల చే ఆలయ ఈవో చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీధర్ నాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది, ఐరాల మండల రెవెన్యూ అధికారులు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ చిట్టిబాబు కాణిపాకం ఎస్ ఐ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.






## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు
( బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 6301107116


## స్వర్ణరథంపై శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షం





**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారు వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం స్వర్ణరథం పై ఆశీనులై భక్తులను కటాక్షించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తన్మయత్వంతో నాలుగుమాడ వీధుల్లో రథాన్ని లాగారు. కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. స్వర్ణ రథోత్సవంలో ఈవో జె. శ్యామల రావు దంపతులు, జేఈవో వి వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో హరీంధ్రనాథ్, సూపరింటెండెంట్ శ్రీవాణి, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.












## స్వీట్స్ అండ్ బేకరీస్ పై జాయింట్ కంట్రోలర్ తనిఖీలు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ వీరపాండ్య ఐఏఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం తిరుపతిలో పరిధిలో స్వీట్స్ అండ్ బేకరీస్ పై జాయింట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ అధికారులు ఆధ్వర్యంలో 17 బృందాలుగా ఏర్పాటు చేసి 35 వివిధ రకాల స్వీట్స్ బేకరీస్ దుకాణాల యందు తనిఖీలు చేపట్టబడ్డాయి ఈ తనిఖీలలో భాగంగా 31 ఆహార పదార్థాలను శాంపుల్స్ గా సేకరించి విశ్లేషణ నిమిత్తం లాబరేటరీ పంపడమైనది ఎఫ్ఎస్ఎస్ఐ లైసెన్స్ నిబంధన ఉల్లంఘించి పరిశుభ్రత పాటించని రేణిగుంట యందు ఉన్న ఎఫ్బి ఫుడ్ ఫైనాన్స్ బేకరీ ఫుడ్స్ కి నోటీసు ఇచ్చి సీజ్ చేయడమైనది అలాగే టూటీ ఫ్రూటీ తయారీని పరిశుభ్రత లేని కారణంగా కేసు నమోదు చేయడమైనది. ఈ తనిఖీలలో భాగంగా సుమారు 75 కేజీలు ఎక్స్పైరీ పాడైన ఆహార పదార్థాలను సీజ్ చేసి ధ్వంసం చేయడమైనది ఆహార నమూనా పరీక్ష ఫలితాలు వచ్చిన వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టబడును ఈ తనిఖీలలో వివిధ జిల్లాల ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అధికారులు ఆహార భద్రత కల్తీ నిరోధక అధికారులు లీగల్ మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తిరుపతి జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జీ వెంకటేశ్వరరావు స్టేట్ జాయింట్ ఫుడ్ కంట్రోలర్ అండ్ పూర్ణచంద్రరావు తెలియజేశారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం వేడుకలు



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణ వ్యాప్తంగా వరమహాలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో శుక్రవారం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఇళ్లలో వరమహాలక్ష్మీ అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి పట్టు వస్త్రాలు,ఆభరణాలు,వివిధ రకాల పుష్పాలతో అలంకరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారికి పిండి వంటలు,వివిధ రకాల పండ్లును నైవేద్యంగా సమర్పించారు.మహిళలను ఇంటికి ఆహ్వానించి పసుపు, కుంకుమ సారెను అందజేసి ముత్తైదువుల ఆశీస్సులు పొందారు.

## మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం వేడుకలు



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం లో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దంపతులు 500 రూపాయలు చెల్లించి పాల్గొన్న వారికి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద పోలీసులు గస్తీ పెంచండి

**- కాంగ్రెస్ నేత తలపా దామోదరం రెడ్డి**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మహిళా కళాశాల విద్యార్థులు భద్రత కొరకు ఆ దారి నందు పోలీస్ గస్తీ ఏర్పాటు చేసి ఆకతా యిలు ఆగడాలను కట్టడి చేయాలని శ్రీకాళ హస్తి డిఎస్పి నరసింహమూర్తికి కాంగ్రెస్ నేతలు తలపా దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి మహిళ జూనియర్ కళాశాల వరకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం కళాశాలకు వెళ్లే విద్యార్థులు, హాస్పిటల్ కు వైద్యం కొరకు నిరంతరం వచ్చే ప్రజలు భద్రత దృష్ట్యా అదే విధంగా ఆకతాయలు ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో ఆ మార్గం గుండా పోలీసుల గస్తీ అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్, పురుషోత్తం, నాగరాజు, అరుణ్, సంతోష్, జోసెఫ్, చరణ్, సారధి, ఆసిఫ్, తేజ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా కందుకూరి హుమేష్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి(ఆర్గనైజేషన్)గా వెదురుకుప్పం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందుకూరు హుమేష్ ను నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ నియామక పత్రాన్ని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ రమేష్ బాబు సమక్షంలో అందించారు.కార్వేటినగరం మండలం అన్నూరు లో గంగాధర నెల్లూరు నియోజకవర్గ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కందుకూరు హుమేష్ మాట్లాడుతూ తనను జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్గనైజేషన్ గా నియమించిన షర్మిలారెడ్డి కి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తనకు ఈ పదవి రావడానికి సహకరించిన చిత్తూరు జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్ కి, జీడి నెల్లూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ రమేష్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు పదవి రావడంతోమరింత బాధ్యత పెరిగిందని, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి,ఏపీ సి సి మాజీ కార్యదర్శి ఏపీ పరదేశి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన పాలకమండలికి దరఖాస్తులు ఆహ్వానం

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: తిరుపతిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన శ్రీతాతయ్య గుంట గంగమ్మ అలయ దేవస్థానం పాలకమండలి సభ్యుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు శుక్రవారం కార్యనిర్వహణాధికారి జయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర దేవదాయ ధార్మాదాయ శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 20 రోజులు లోపు ధరఖాస్తులను కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## అలుపెరుగని అక్షర సేనాని డాక్టర్ డా.కె. శ్రీనివాస్‌కి ఆర్. ఎం.ఉమామహేశ్వర రావు ప్రశంస

**- కే. ఎన్.జయమ్మ స్ఫూర్తి పురస్కారం ప్రదానం**

**ఘనంగా పౌర సన్మానం**

**- పలమనేరుకు తరలివచ్చిన సాహితీప్రియులు**




**పలమనేరు మేజర్‌న్యూస్:** పత్రికా సంపాదకులుగా,సాహిత్య, సామాజిక విశ్లేషకుడిగా కె..శ్రీనివాస్ సాహిత్య ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకమని ప్రముఖ సాహితీవేత్త ఆర్. ఎం.ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం పలమనేరు లయన్స్ క్లబ్ సమావేశ మందిరంలో కె.ఎన్.జయమ్మ స్ఫూర్తి ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉమా మహేశ్వరరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ శ్రీనివాస్ నిజాన్ని నిర్భీతిగా అక్షరీకరించిన పాత్రికేయ శిఖరమని కొనియాడారు. ఆధిపత్య భావజాలాన్ని,దోపిడీ విధానాల్ని,సామాజిక అసమానతల్ని తన రచనల ద్వారా శ్రీనివాస్ఎండగట్టారని పేర్కొన్నారు. ఆయనొక శాంతియుత ధిక్కార స్వరమన్నారు. పురస్కార గ్రహీత కె.శ్రీనివాస్ మాట్లాడుతూ....అమ్మకు మించిన సామాజిక సంస్కర్త ఎవరూ లేరన్నారు.జయమ్మ కుమారునిగా పలమనేరు బాలాజీ, ఏకలవ్య కాలనీ ఎరుకల కథల్లో తన తల్లి ఔన్నత్యాన్ని అక్షరీకరించి,ఆమెను చిరంజీవిగా నిలిపారన్నారు. తెలుగు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినా సాహిత్య సాంస్కృతి అవిభాజ్యమన్నారు. పలమనేరు లాంటి మారుమూల పట్టణంలో సాహితీ సంస్థల క్రియాశీలత అన్ని ప్రాంతాల వారికి ప్రేరణ కలిగిస్తుందని అన్నారు. పలమనేరును ఇంటిపేరుగా నిలుపుకున్న బాలాజీ మూడున్నర దశాబ్దాలుగా చేస్తున్న సాహితీ సేవ ఆదర్శనీయమన్నారు. ప్రముఖ సాహితీవేత్తలు జి.వెంకట కృష్ణ,సుంకోజి దేవేంద్రాచారి, రాఘవ శర్మ,సహదేవనాయుడు, నెమిలేటి కిట్టన్న,బాబ్జీ,కొత్తపల్లి సురేష్,టి ఎస్ ఏ కృష్ణమూర్తి, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు తదితరులు ప్రసంగించారు.కార్యక్రమంలో పలమనేరు బాలాజీ గండికోట వారిజ, నేతాజీ సంధ్యారాణి, డాక్టర్ పవిత్ర, భార్గవ డాక్టర్ ప్రణీత, పలమనేరు రచయితల సంఘం, శ్రీపురం సీతారామయ్య నాగమణి చారిటబుల్ ట్రస్ట్, మహతి ఫౌండేషన్ బైరెడ్డిపల్లి, గ్రామ సేవా సమితి,శివాడి తెలుగు సాహిత్య సంస్కృతిక సమితి,జన విజ్ఞాన వేదిక, ఎ.పి.ఎన్జీవో అసోసియేషన్, పలమనేరు పరిరక్షణ సమితి, పలమనేరు ప్రకృతి మొదలైన సాహిత్య సంస్థలు,ప్రజా సంఘాలచే సంయుక్తంగా కె.శ్రీనివాస్ కు పౌర సన్మానం చేశారు. కె.శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించి, 25వేల రూపాయల నగదు పురస్కారాన్ని పలమనేరు బాలాజి అందించారు. యాక్ట్సు సంస్థ తరపున దశరథ రెడ్డి 25వేల రూపాయల నగదు పురస్కారాన్ని డాక్టర్ కె. శ్రీనివాస్ కు అందించారు.



## ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో వరలక్ష్మీ వ్రతం పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మోహన్ కుమారి ఆధ్వర్యంలో ప్రత్యేక వరుస తీసుకొచ్చి మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన తల్లిపాల వారోత్సవాలు



**కుప్పం, మేజర్‌న్యూస్ :** కుప్పం పిఇఎస్ వైద్య కళాశాల ఆధ్వర్యంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ ఎన్ కె సుబ్రహ్మణ్య ఆధ్వర్యంలో చిన్న పిల్లల విభాగం వైద్యులు డాక్టర్ హరిచంద్ర ప్రసూతి విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్ లు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డాక్టర్ విజయ కుమారి హాజరయ్యారు. ముందుగా కార్యక్రమం అధ్యక్షులు ముఖ్య అతిథు లకు సాదర స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మా నించి, జ్ఞాపికను అంద జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి తరం తల్లులకు తల్లిపాల విశిష్ట తను, శిశువులకు తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేయడానికే తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు తల్లిపాల విశిష్టతను తెలియజేస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల వైద్యులు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారత గడ్డపై 100 ఏండ్ల చరిత్ర సిపిఐ ప్రస్తావన

**నగరి, మేజర్‌న్యూస్:** నగరిలో ఆగస్టులో 10 11 తారీఖులో జరుగు చిత్తూరు జిల్లా 24వ జిల్లా మహాసభను జయప్రదం చేయండ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు సిపిఐ పార్టీ నియోజకవర్గ ముఖ్యుల సమావేశం సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ



భారతదేశంలో అనేక పోరాటాలు సాగించి అనేక సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించిన సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా భూ పోరాటాలు జరిపినా గణత సిపిఐది, తెలంగాణలో నిజాం నవాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం జరిపి లక్షలాది ఎకరాల భూములను పేదలకు వ్యవసాయ కార్మికులకు పంచన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీది. 100 సంవత్సరాలు సందర్భంగా నగరిలో జిల్లా మహాసభలు నిర్మించుకోవడం గొప్ప చరిత్ర ఈ మహాసభను ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈరోజు భారతదేశంలో వ్యవసాయ రంగపై ఆధారపడి వ్యవసాయ కార్మికుల సమస్యల పైన, ఉద్యోగ, కార్మిక ,స్కీం కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తూ కార్మికులగా అండగా ఉన్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్, సిపిఐ నాయకులు మురళి భాష, విజయ కుమార్, సుబ్రమణ్యం ముత్తు సురేష్ సతీష్ శేఖర్ రాజేంద్ర యువజనసంఘస్త్ర నాయకులు నేతాజీ సురేష్, ఎఐటియుసి పట్టణ నాయకులు నాగరాజు చినరాజ్ సతీష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.